Andhra Jyothi

ఆంధ్రజ్యోతి

29-07-2025
Page # 07

# ఎస్ఆర్ఎం వర్సిటీలో ఘనంగా సెంటినరీ తమిళ సదస్సు

ప్యారిస్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక కాటాన్‌కొళత్తూరులోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయ తమిళ పేరాయం (సంఘం), సాహిత్య అకాడమీ, తిరువణ్ణామలై కుంద్రకుడి ఆధీనం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సెంటినరీ తమిళ సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో పఠనాసక్తి, తమిళంపై అవగాహన కల్పించేలా నిర్వహించిన ఈ సదస్సులో కుంద్రకుడి అడిగలార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినయవిధేయతలు, జాలి, ప్రేమ వంటి అంశాలు పాటిస్తే సమాజం గౌరవిస్తుందని, ఈ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ సదస్సులో ఆర్.దామోదరన్, తమిళ సంఘం అధ్యక్షులు కరునాగరాజన్, భారతి కృష్ణకుమార్, నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




సదస్సులో పాల్గొన్న నిర్వాహకులు, కుంద్రకుడి అడిగలార్ తదితరులు